36

# చనిపోడానికి నీవు యిష్టపడుతున్నావా?

## (11:7-14)

నేటి సంఘాల్లో జరిగే ప్రకటనలకును ప్రకటన వ్రాయబడుతున్న కాలంలోని సంఘ ప్రకటనలకును చాలా వ్యత్యాసాలు ఉన్నాయని W. B. West అన్నాడు.[1] నేడు మనం స్థానిక సంఘపు భోజన విందులు, యువకుల కార్యక్రమాలు, బిజినెస్ మీటింగ్స్, వగైరాలను ప్రకటన చేస్తుంటాం. మొదటి శతాబ్దంలోని చివరి భాగంలో, క్రీస్తును ఎరుగననలేనందున సిమియోను చంపబడ్డాడని, "దేవుడును ప్రభువునైన కైసరు" అని అననందుకు మరియ జైలు పాలయ్యిందని; చిన్న జాషువాకు తన తల్లిదండ్రులిద్దరు హతసాక్షులైనందున ఒక నూతన గృహం కావలసియుందనే వార్తలు ప్రకటన చేస్తుండేవారు.

దేవాలయాన్ని కొలవడాన్ని గూర్చిన మన పాఠంలో, దేవుడు తన ప్రజలను కాపాడతాడని చేయబడిన వాగ్దానాన్ని నొక్కి చెప్పాం. అయినా, వారు ఎన్నడు హింసింపబడరని దాని భావం కాదు. అందరు కాకపోయినా, ఎక్కువమంది బాధింపబడతారు. కొందరైతే చంపబడతారు కూడ. ఈ సత్యం 11వ అధ్యాయంలోని యిద్దరు సాక్షుల కథలో కంటికి కట్టినట్టు చిత్రింపబడింది.

మన గత పాఠంలో, దేవుని సాక్షులుగా ఉండడంలో నీవు ఎరుగవలసిన మూడు వాస్తవాలను మనం చర్చించాం.[2] ఈ పాఠంలో, యింకా రెండింటిని చేర్చుతాం.

### మనుష్యులు నిన్ను చంపవచ్చు (11:7-10)

ఆ యిద్దరు సాక్షులకు దేవుడు అనుగ్రహించిన శక్తులను చదివిన తరువాత, 7వ వచనం నీకు ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు: "వారు సాక్ష్యము చెప్పుట ముగింపగానే అగాధములోనుండి వచ్చు క్రూరమృగము[3] వారితో యుద్ధముచేసి[4] జయించి వారిని చంపును" (7 వ.) (పేజీ 133 చూడు.) సాక్ష్యమివ్వడంలో నీవు ఎరుగవలసిన వాస్తవమేమంటే, తన పనిని జరిగించడానికి క్రైస్తవులు దేవునిచే కాపాడబడినా, ఆ కాపుదల కేవలం ఒక ప్రత్యేకమైన ఉద్దేశం కొరకే; కొన్ని విధాల, మనం బాధలకు లోనైనవారంగానే ఉండిపోతాం. 7వ వచనం ఉదహరించినట్టు, మనం చంపబడవచ్చు కూడ.[5]

7వ వచనంలో చంపడానికి బాధ్యత వహించింది "క్రూరమృగము" అని పిలువ బడింది. ఈ జీవి – గ్రంథంలోని చివరి సగానికి బాధ్యత వహించింది[6] – బహు సర్వ సాధారణంగా పరిచయం చేయబడింది.[7] 13, 17 అధ్యాయాలవరకు ఈ క్రూర మృగాన్ని గూర్చి వివరంగా చెప్పబడలేదు. ప్రకటనలో యిది వింతేమీ కాదు. 2, 3 అధ్యాయాలలో అనేక అంశాలు వివరణ లేకుండగనే పరిచయం చేయబడ్డాయి. అందులో "పరలోకమునుండి దిగివచ్చు నూతన యెరూషలేమువంటి" ప్రాముఖ్యమైనవి కూడ ఉన్నాయి (3:12; 21:2 చూడు). అలాగే, 14:8 బబులోను పతనాన్ని ప్రచురిస్తుంది 17వ అధ్యాయంవరకు అది పరిచయం చేయబడనప్పటికీ (5వ వచనం చూడు) 18వ అధ్యాయంవరకు అది నాశనం చేయబడలేదు (2, 10, 21 వచనాలు చూడు).

యోహాను క్రూరమృగాన్ని గూర్చిన వివరాలు తరువాతనే యిచ్చినా, నేనతని నడిపింపును వెంబడిస్తాను.[8] "*అగాధంలోనుండి వచ్చిన*" ఈ క్రూరమృగము దేవునికి బలీయమైన శత్రువని గుర్తించడం ప్రస్తుతానికి చాలు. అయిదవ బూర, మిడతలు అనే పాఠంలో, అగాధము అనేది "అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్ని," "అగ్ని గంధకములతో మండు గుండము" కాదని నొక్కి చెప్పాను (ప్రకటన 20:10; మత్తయి 25:41 చూడు). అయితే ఈ సింబాలిజం ఏమంటే, అగాధమనేది భూమిమీదికి నోరు తెరువబడినట్టున్న ఒక లోయ, అది తీర్పు కొరకు వేచియున్న దురాత్మల నివాసం – భయంకరమైన జీవులకు ఆశ్రయ స్థానం.[9]

వసంత కాలపు రాక జీవులను తమ నిద్రనుండి మేల్కొల్పినట్టు, సువార్త ప్రకటన క్రూరమృగాన్ని మేల్కొల్పింది – భయానకమైన ఆ అగాధములోనుండి మరణకరమైన ఉద్దేశంతో అది పైకి వచ్చింది. అగ్నిని నోటినుండి తెప్పించిన మనుష్యులకు విరోధంగా వాడు జయించునా? ప్రకృతిని శాసించి మహా గొప్ప అద్భుతములను చేసిన వీరిని అది గెలుచునా? అవును: అది "వారిని జయించి చంపును" అని యోహాను తెలిపాడు (7 వ.).

"దేవా, అలా సంభవించునట్టు ఎందుకు అనుమతించావని" వేడుకొనేలా మనం శోధింపబడవచ్చు. మన లేఖన భాగం పాక్షికమైన జవాబిస్తుంది. 7వ వచనపు ఆరంభాన్ని చదువు: "వారు సాక్ష్యము చెప్పుట ముగింపగానే"[10] ఆ క్రూరమృగము ఆ యిద్దరు సాక్షులను చంపగలిగింది *తమ పనిని వారు ముగించక ముందు కాదు*. అంటే, క్రూర మృగం ప్రవక్తలనే చంపగలిగింది గాని వారి సాక్ష్యాన్ని కాదు.

నేను అలా అన్నందువలన, యోహాను దినాల్లో ఆ యిద్దరు సాక్షులు వాక్యాన్ని విస్తరింపజేస్తున్న నమ్మకమైన క్రైస్తవులకందరికి ప్రతినిధులుగా ఉన్నారు. గనుక 7వ వచనాన్ని మొదటి శతాబ్దపు సందర్భములో నిలుపుదాం:[11] క్రైస్తవ సువార్తికులు, ఉపదేశకులు చంపబడుతున్నారా? అవును. అది వారి సాక్ష్యాన్ని లయపరచుతుందా? లేదు: నేటివరకు దేవుని వాక్యం సజీవంగానే ఉంది – ఈ లోకాంతంవరకు నిలిచి యుండును. సువార్త అభివృద్ధిని దేవునికి శత్రువులైనవారు ఆపలేరు – అది ఎన్నటికిని వారివలన సాధ్యం కాదు. సత్యము జయించునని దేవుడు శాసించాడు![12]

క్రూరమృగము సాక్షులను సంహరించినప్పుడు, సత్యము జయించినట్టు గోచరించ లేదు (కన్పించలేదు) సరిగదా, దుష్టత్వమే జయించినట్టు కన్పించింది. ఇద్దరు సాక్షులు

క్రూరమృగంచే చంపబడిన దృశ్యం 8నుండి 10 వచనాలవరకు వ్రాయబడియుంది:

> వారి శవములు[13] ఆ మహా[14] పట్టణపు సంత వీధిలో పడియుండును; వానికి ఉపమాన రూపముగా సొదొమ అనియు ఐగుప్తు అనియు పేరు; అచ్చట వారి ప్రభువు కూడ సిలువ వేయబడెను. మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని, జనములకును సంబంధించినవారు మూడు దినములన్నర వారి శవములను చూచుచు వారి శవములను సమాధిలో పెట్టనియ్యరు ఈ యిద్దరు ప్రవక్తలు భూనివాసులను బాధించినందున భూనివాసులు వారి గతి చూచి సంతోషించుచు, ఉత్సహించుచు, ఒకనికొకడు కట్నములు[15] పంపుకొందురు. (పేజీ 134 చూడు.)

అపొస్తలుని మాటలు వింతైన దృశ్యాన్ని చిత్రిస్తుంది. Henry Swete యిలా అన్నాడు, "ప్రేక్షకుల ఆనందం విడ్డూరమును పిల్ల చేష్టయునైయుంది."[16] ఆ సాక్షుల దేహాలను భూనివాసులు పాతిపెట్టనియ్యలేదు.[17] దానికి బదులు, వారి దేహాలను నడివీధిలో ఉంచి, కీటకములు వాలడానికిని, అడవి కుక్కలకును, ఆకాశ పక్షులకును విడిచిపెట్టారు.

ఒకనికి కలిగే మహా విపత్తుల్లో ఒకటి తన మృత దేహము పాతిపెట్టబడకుండ విడిచిపెట్టడం. (కీర్తనలు 79:1–3; యెషయా 5:25; యిర్మీయా 8:1, 2 చూడు.) నేను నవ యవ్వనుడుగా ఉన్న దినాల్లో ఓక్లహోమాలోని ప్రభుత్వపు ప్రదర్శనలో ప్రదర్శింపబడిన ఒక వింతైనది నాకు జ్ఞాపకం వస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధపు ముగింపులో ఘోరమైన యుద్ధ నేరస్థుల దేహాలను బహిరంగ స్థలాల్లో పూడ్చిపెట్టకుండ ఎలా విడిచిపెట్టారో అనే చిత్రాలను ఒకే డేరాలో చూపించారు.

ఆ యిద్దరు సాక్షుల దేహాలను రహదారిలో పడవేసినప్పుడు,[18] లోకవ్యాప్తంగా ఉన్న అవిశ్వాసులందరు[19] ఉత్సహించి సంతోషింపసాగారు. సత్యం పడినప్పుడు దోషము సంతోషిస్తున్నట్టు కన్పిస్తుంది. దుష్టత్వం జయించినట్టు తలంచినప్పుడు దుష్టత్వం ఉల్లసిస్తుంది.[20]

ఈ భీకర దృశ్యాన్ని మనం విడిచి వెళ్లకముందు, ఆ చోటును గూర్చి నేనొక మాట చెప్పాలి: "వారి శవములు ఆ మహా పట్టణపు సంత వీధిలో పడియుండును; వారికి ఉపమాన రూపముగ సొదొమ అనియు ఐగుప్తు అనియు పేరు; అచ్చట వారి ప్రభువు కూడ సిలువ వేయబడెను" (8 వ.). "ఉపమానరూపముగా" అని తర్జుమా చేయబడిన గ్రీకు మాటకు "ఆత్మసంబంధముగా" అనేది అక్షరార్థం (KJV చూడు). RSVలో "allegorically" అని ఉంటే; NIVలో "figuratively" అని ఉంది. నీవు దేన్ని యిష్టపడినా, అలంకారపు భాష ఉపయోగింపబడిందన్న విషయం స్పష్టంగా ఉంది.

"అచ్చట వారి ప్రభువు కూడ సిలువ వేయబడెను" అని సూచించడంతో, అది అక్షరార్థమైన యెరూషలేమని అనేకులు ఊహించారు. Michael Wilcock అయితే, చాల విశేషమైన ప్రశ్న అడిగాడు: "సొదొమ," "ఐగుప్తు" అనేవి అలంకార రూపంగా ఉపయోగింపబడినప్పుడు " 'ఆ పట్టణం మాత్రం … అచ్చట వారి ప్రభువు కూడ సిలువ వేయబడెను' అనేది ఎందుకు అలా ఉపయోగింపబడకూడదు?"[21] హెబ్రీ పత్రిక యొక్క గ్రంథ కర్త సూచించినట్టు, ఒకటికంటె ఎక్కువ మారులు దేవుని కుమారుడు సిలువ వేయబడి బాహాటముగా అవమానపరచబడ్డారు (హెబ్రీయులకు 6:6).

G. B. Caird ఏమంటున్నాడంటే – "ఆ మహా పట్టణము అనే ప్రయోగాన్ని యోహాను మరి ఏడు మారులు ఉపయోగించాడు [16:19; 17:18; 18:10, 16, 18, 19, 21], ప్రతిసారి అది రోము అని దాని సందర్భం సూచిస్తుంది."[22] ప్రత్యేకించి, ఆ ఏడు మారులు అది "బబులోనని" సూచింపబడింది – గనుక 11వ అధ్యాయపు ప్రయోగంలో కూడ మనం ఆలాటి ప్రాథమిక అర్థాన్నే చెప్పవలసియుంటుంది. "బబులోను" అనేది రోమా పట్టణానికి వర్ణన పదంగా ప్రకటన ఉపయోగిస్తుంది – మరియు ఆ యిద్దరు సాక్షుల విషయంలోను రోమా పట్టణం తగినట్టుంది (18:24 చూడు).

గ్లోబులోని ఒక చుక్కకు 11వ అధ్యాయంలోని "మహా పట్టణాన్ని" పరిమితి చేయకుండ మనం జాగ్రత్త వహించాలి. " 'మహా పట్టణమనేది' ... దేవుని కుమారుని పాదములతో త్రొక్కి తాను పరిశుద్ధపరచుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమైన ఆత్మను తిరస్కరించిన ప్రతి చోటుకు/ఏ చోటుకైనా దీన్ని గురుతుగా ఎంచాలని" Martin Franzmann అన్నాడు ([హెబ్రీయులకు] 10:29).[23]

ప్రస్తావింపబడిన 8వ వచనంలోని మూడు స్థలాలు ఆ "మహా పట్టణపు" *గుణగణాలను* తెలుపుతున్నాయి: అది "సొదొమ యొక్క దుష్టత్వానికి, ఫరో ఐగుప్తు యొక్క నిరంకుశానికి, యెరూషలేము యొక్క అంధత్వపు అవిధేయతకు వారసురాలు"[24] ప్రాముఖ్యంగా, ఆ మూడు స్థలాలు రోము యొక్క *గతిని* గూర్చి మాట్లాడతాయి: సొదొమ, ఐగుప్తు, యెరూషలేములు దేవుని తీర్పును చవిచూచాయి – ఆ "మహా పట్టణం" సయితం తీర్పు పొందినట్టు మనం చూస్తాం!

## కడకు, దేవుడు నీకు బహుమానమిస్తాడు! (11:11-13)

జీవములేని ఆ రెండు దేహాలచుట్టు అలుముకొన్న వాతావరణం కలతపరచేదిగా ఉంది. ఆ కథ యొక్క అంతం మనకు తెలియకుంటే, దుష్ట శక్తులు జయింపనలవికానివని మనం తీర్మానానికి వచ్చేవారమే. అప్పుడు మనం లేఖన భాగానికి తిరిగి వచ్చి తేలికగా దాటిపోయే ప్రయోగాన్ని గుర్తించుదాం: "మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని, జనములకును సంబంధించినవారు మూడు దినములన్నర వారి శవములను చూచారు" (11:9). "మూడు దినములన్నర" – "మూడు దినములన్నర" మాత్రమే.

తిరిగి "$3^1/_2$" అనే సింబాలిక్ అంకెను ఎదుర్కొంటాం, అందులో శోధింపబడడం, కష్టం, పరీక్షింపబడడం – రేపటిని గూర్చిన నిరీక్షణ గుప్తం చేయబడియుంది. 9వ వచనంలోని చిత్రం ప్రాథమికంగా ముందుగా ఉపయోగింపబడిన చిత్రానికి భిన్నంగా ఉంది: ఆ సాక్షులు $3^1/_2$ సంవత్సరాలు సాక్ష్యమిచ్చారు (11:3), కాని వారు చనిపోయింది $3^1/_2$ దినాలు మాత్రమే. ఈ రెండింటిలో ఏ చిత్రం కూడ అక్షరార్థమయ్యింది కాదు. కాని దీర్ఘ కాలానికి తక్కువ కాలానికి మధ్యగల తారతమ్యాన్ని చూపడానికి ఉపయోగించారు. ఈ తారతమ్యంవలన, దుష్టత్వపు విజయం కొద్దిసేపు ఉండేదేనని తెలియబడుతుంది!

ప్రభువుకు సాక్షిగా ఉండడంలో నీవు ఎరుగవలసిన అయిదవ సంగతి నీవు వీడక

వెంటాడుతున్నట్లయితే, ప్రతిదీ చక్కపరచబడుతుంది. (1) మేలు కీడుల మధ్య సంఘర్షణను, (2) మంచి (మేలు) ఓడింపబడినట్లును చూచాం. (3) కడపటి విజయం మంచికేనని చూడాలి.

ప్రకృతి సంబంధమైన సెలవు దినం ఆ మృత దేహాల చుట్టు తిరుగగా, అంతా కోల్పోయినట్టే కన్పించింది. దేవుని వర్తమానికులు నోళ్లు మూయించబడ్డారు; దుష్టత్వం యొక్క వికటపు నవ్వులాట మాత్రమే వినిపించింది. ఏదియెలాగున్నా, ఎల్లప్పుడు చివరి నవ్వు దేవునిదే. మంచి అణగారినట్టు దుష్టులు ఉత్సహిస్తు సెలవుదినం గడుపు కొంటున్నప్పుడు, "అది బాగా జరుగుతున్నప్పుడు, వారి పార్టీకి ఎల్లవేళలా అంతరాయం కలుగుతుంది."[25]

తటాలున సంభవించే పర్యవసానాన్ని నీ మనస్సులో చిత్రించుకో: "అయితే ఆ మూడు దినములన్నరయైన పిమ్మట దేవునియొద్దనుండి జీవాత్మ[26] వచ్చి వారిలో ప్రవేశించెను గనుక వారు పాదములు ఊని నిలిచిరి" (11ఎ వ.).

అనేక సంవత్సరాలకు ముందు, నిరాశచే జయింపబడిన ఇశ్రాయేలీయులను సూచించడానికి తెల్లగా పాలిపోయిన ఎండిన ఎముకల లోయ ఒకటి ప్రవక్తయైన యెహెజ్కేలుకు చూపించబడింది. ప్రవక్త చూస్తుండగా, ఎముకలు గడగడ శబ్దం చేయ నారంభించాయి, ఎముకలు కూడి వచ్చి కళేబరంగా రూపొందాయి. ఆ అస్థిపంజరం మీద కండరములు మాంసం వచ్చి కప్పుకొంది. కడకు, "జీవాత్మ వారిలోనికి వచ్చెను; వారు సజీవులై లేచి లెక్కింప శక్యముకాని మహాసైన్యమై నిలిచిరి" (యెహెజ్కేలు 37:10). పరిస్థితులు ఎంత నిరాశజనకంగా ఉన్నట్టు గోచరించినా, దేవుడు ఆ పరిస్థితి తిప్పి వేయగలడని యెహెజ్కేలు దర్శనం నొక్కి చెప్తూతోంది. అలాగే, హింసింపబడే క్రైస్తవులకు యోహాను దర్శనం చెప్పే సమాచారమేమంటే, "అది ఎంత చెడ్డగా మారిపోయినా, ఎల్లవేళలా నిరీక్షణ ఉంటుంది! దేవుని ప్రజలు జయిస్తారు!"

రోముచే ఎన్ని వేలమంది చంపబడినా, ఎంతమంది క్రైస్తవులు అడవి మృగాలకు వేయబడినా, లేదా సజీవంగా దహనం చేయబడినా, యాంఫి థియేటర్స్‌లోని యిసుకలోనికి ఎంత రక్తం యింకిపోయినా, సత్యము యొక్క అభివృద్ధిని రోమా ప్రభుత్వం ఆపనేరదు; అది సంఘాన్ని లయపరచనేరదు అని యోహాను దర్శనం వాగ్దానం చేసింది.

విశాలమైన వర్తింపు చేయవచ్చు: దేవుని ఏర్పాట్లను ఉద్దేశాలను భూమిమీద ఉండే ఏ శక్తియైన కూలద్రోయలేదు. కాలక్రమంలో అనేకులు ప్రయత్నించారు, విఫలులయ్యారు. "సంఘము యొక్క స్వరాన్ని అరికట్ట వల్లపడదని చరిత్ర స్థిరపరచినట్టు ఈ దృశ్యం చెప్తూతోంది."[27] William Cullen Bryant అక్షయపు పలుకుల్లో, "నేలకు అణగద్రొక్క బడిన సత్యం తిరిగి లేస్తుంది."[28]

యెషయా యిలా రాశాడు, "గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును" (యెషయా 40:8). "ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు" అని ప్రభువైన యేసు అన్నారు (మత్తయి 24:35). రాజ్యపు "విత్తనము" లయము కాని వాక్యమైయున్నందున (లూకా 8:11; మత్తయి 13:19 చూడు), ఆయన సంఘ/రాజ్యము కూడ (మత్తయి 16:18,

19), ఎన్నటికిని లయము కాదని క్రీస్తు ప్రతిపాదనలోని భావమైయుంది. "పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు" (మత్తయి 16:18).

మూడు దినాల నిద్ర తరువాత ఆ యిద్దరు సాక్షులు మేల్కొని నిలిచినప్పుడు ఉత్సహించుచున్నవారిమీద దాని ప్రభావం ఎలా ఉంటుందో నీవు ఊహించగలవా? 11వ వచనం యిలా అంటుంది, "వారిని చూచినవారికి మిగుల భయము కలిగెను" (11బి వ.). భూ నివాసుల భయమునకు హేతువుంది. "హత్య అనేది నరుని చివరి మార్గమైయుండగా, మృతినుండి లేచినవారిని యింకా ఏమి చేయగలుగుతాడు?"[29] సత్యంచే నోరు మూయించబడిన లోకం ఎల్లవేళలా ఆశ్చర్యపడుతూ ఉంటుంది.

"-ఇక్కడికి ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు [ఆ యిద్దరు సాక్షులు] విని, మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి" (12ఎ వ.). (పేజీ 135 చూడు.) ఎల్లప్పుడు కడసారి మాట దేవునిదే - తన సాక్షులకు ఆయన చివరి మాట "ఇక్కడికి ఎక్కిరండి"! ప్రభువైన యేసు ఆరోహణమైనప్పుడు ఆకాశ మేఘారూఢుడైన సంగతి యిది జ్ఞాపకం చేస్తుంది (అపొస్తలుల కార్యములు 1:9).[30]

వారు తమ విశ్వాసం నిమిత్తం చనిపోవలసి వచ్చినా, అది వ్యర్థమేమీ కాదు; దేవుని పని కొనసాగుతుంది అని ఆది క్రైస్తవులకు హామీ యివ్వబడింది. పైగా, వారు ప్రభువుచే మరువబడరనే అభయమియ్యబడ్డారు; ఆయన వారిని లేపి తనతో కూడ యింటికి తోడుకొనిపోతారు!

ప్రభువు వచ్చునప్పుడు జరిగే శరీర పునరుత్థానాన్ని 12వ వచనం చిత్రిస్తుందా? (1 థెస్సలొనీకయులకు 4:17, 18; 1 కొరింథీయులకు 15:51-54 చదువు.) కావచ్చు. తరువాత, "మొదటి పునరుత్థానము" అని అంటున్నాడే దాన్ని యిది చిత్రించియుండవచ్చు (ప్రకటన 20:5, 6): క్రైస్తవ యుగంలో క్రీస్తుతో జీవించుచు పరిపాలించుచుండడం (20:4). మూడు కారణాలను బట్టి తరువాత వ్యాఖ్యానాన్ని నేను యిష్టపడతాను: (1) మన పఠనంలో మనం యింకను బూరల (హెచ్చరిక) భాగంలోనే ఉన్నాం, ప్రకటన 11:14, 15 వచ్చేవరకు కడపటి (ఏడవ) బూర మోగింపబడలేదు. (2) వెంట వచ్చే వచనాలు బూరధ్వని (హెచ్చరిక) భాషలోనే ఉన్నాయి. 13వ వచనంలో, "ఆ పట్టణములో పదియవ భాగము కూలిపోయెను," "ఏడువేలమంది చచ్చిరి." ("మిగిలినవారు") చావలేదు.[31] (3) ఈ దర్శనం అలంకార భాషను ఉపయోగిస్తుంది.

ఏదికాకపోయినా, 12వ వచనంలో చిత్రింపబడిన పునరుత్థానము ఆరోహణములనేవి శరీరపు పునరుత్థానాన్ని గూర్చి మనకు నిరీక్షణ కలిగిస్తుంది. నమ్మకస్థులైనవారి ఆత్మలు క్రీస్తుతో కూడ ఉండడానికి వెళ్లినప్పుడు, ఈ వచనం పాక్షికమైన నెరవేర్పును కనుగొంటుందని మనం చెప్పవచ్చునేమో (ఫిలిప్పీయులకు 1:23). మర్త్యమైనవి అమర్త్యతను, ఈ దీన శరీరాలు మహిమగలవిగా లేపబడునప్పుడు చివరి నెరవేర్పు బలహీనమైనవి శక్తితో లేపబడినప్పుడు అంతిమ నెరవేర్పు వస్తుంది (1 కొరింథీయులకు 15:42-44, 52, 53).

ఆ యిద్దరు సాక్షులు ఆకాశ మేఘారూఢులై ఆరోహణమౌతున్నప్పుడు, "వారి శత్రువులు వారిని చూచిరి. ఆ గడియలోనే గొప్ప భూకంపము కలిగినందున ఆ పట్టణములో పదియవ భాగము కూలిపోయెను. ఆ భూకంపమువలన ఏడువేలమంది

చచ్చిరి"[32] (12బి, 13ఎ వచనాలు). మారుమనస్సు పొందనివారిపట్ల దేవుడు యింకను పని చేస్తున్నాడు, గనుక మనకు యిక్కడ బూరధ్వనివంటి హెచ్చరికయే ఉంది: ఆ మహా పట్టణంలో పదియవ భాగం నాశనమయ్యింది జనులలో ఏడువేలమంది చచ్చారు.

ప్రకటనలో "పదియవ" భాగము అనేది యిక్కడనే ప్రస్తావింపబడింది. "[పట్టణంలో] యిది అసామర్థ్యం కలిగించేలా చెప్పుకోదగింది కాదు" అని Mounce అన్నాడు.[33] "ఇది పాక్షికమైన చెల్లింపు, మిగిలింది తరువాత వస్తుంది" అని Jim McGuiggan అన్నాడు.[34] "ఏడు వేలు" అనే సింబాలిక్ సంఖ్యను ఉపయోగించింది యిక్కడే. "ఏడు," "వెయ్యి" అనే రెండును సంపూర్ణతను సూచించే చిత్రాలే.[35] వీటితో మానవ జాతికి యివ్వబడ్డ దేవుని హెచ్చరికలు సంపూర్తి చేయబడ్డాయి. దీని తరువాత ఏడవ బూర మ్రోగించబడుతుంది (11:14, 15). అప్పుడు మారుమనస్సు పొందనొల్లపడదు.[36]

బూరలు మ్రోగించు క్రమములో జరుగుతూ వచ్చినట్టు, ప్రాథమికంగా దేవుడు సజీవులుగా మిగిలినవారి పట్ల శ్రద్ధ కలిగియున్నాడు. ఆయన తీర్పులు వారిమీద ఎట్టి ప్రభావము కలిగియుంది? మనం యిలా చదువుతాం, "మిగిలినవారు[37] భయాక్రాంతులై పరలోకపు దేవుని మహిమపరచిరి" (13బి వ.).

"పరలోకపు దేవుని మహిమపరచిరి" – అంటే అర్థమేమి? 9వ అధ్యాయంలో, "నరకంనుండి వచ్చిన సైన్యం," "మనుష్యులలో మూడవ భాగాన్ని" చంపినప్పుడు, చంపబడనివారు "మారుమనస్సు పొందలేదు" (9:18, 20). 11వ అధ్యాయంలోని భూకంపం వేరైన ఫలితాన్ని తెచ్చిందా? బ్రతికినవారు మారుమనస్సు పొందారా? వారు ప్రభువువైపు మరలారా?

9:20, 21 మరియు అలాటి యితర భాగాల వెలుగులో, భయపడి దేవునికి మహిమనివ్వడం నిజమైన మారుమనస్సును, చావక మిగిలినవారు యథార్థంగా మారారని నమ్మడం కష్టం. ఉదాహరణకు, "భూ జనులందరు మృగమువెంట వెళ్లుచు ఆశ్చర్యపడు చుండిరి" అని 13:3 సూచిస్తుంది. 11:13లో సామూహికమైన మార్పు జరిగినట్టు వినిపించడం కష్టమౌతుంది.[38] "పరలోకపు దేవుని మహిమపరచిరి" అనే ప్రయోగానికి సంబంధించినంతమట్టుకు, రాజైన నెబుకద్నెజరు కూడ దేవుని మహిమపరచేలా తరచుగా పరిస్థితులు కల్పించబడ్డాయి (దానియేలు 2:47; 3:28; 4:1–37). అయితే నెబుకద్నెజరు నిజమైన విశ్వాసానికి మార్చబడినట్టు ఎవరును వాదించరు. "వారు మార్పు చెందలేదు కేవలం భయాక్రాంతులయ్యారు" అని అనిన Jim McGuigganతో ఏకీభవించ మొగ్గు చూపుతున్నాను.[39]

మరోవైపు, (ప్రకటనలోని లేఖన భాగాలతో చేర్చి) బైబిల్లో యితర చోట్ల, 13వ వచనంలో ఉపయోగింపబడిన పదాలు మారుమనస్సును సూచింపవని కొందరన్నారు.[40] దేవుని హెచ్చరికలకు ఎక్కువమంది అనుకూలంగా స్పందించకపోయినా, కొందరైనా మారతారనే నిరీక్షణ వ్యక్తపరచవచ్చు. 13వ వచనపు చివరి భాగంలోని భావం అదియైనా కాకపోయినా, అది నిజమని మన అనుభవంలోనుండి మనకు తెలుసు. భక్తిహీనుల మధ్య కూడ, తాకబడగల హృదయాలున్నందుకు దేవునికి స్తోత్రము.

## ముగింపు

ఇద్దరు సాక్షుల కథలోనుండి సాక్ష్యమిచ్చుటను గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు సంగతులను వెలుపలికి లాగాం: (1) మనుష్యులు నిన్ను ద్వేషించినా (2) దేవుడు నిన్ను మెచ్చుకుంటాడు; (3) మనుష్యులు నిన్ను చంపినా (4) దేవుడు నిన్ను కాపాడతాడు; (5) చివరిగా, దేవుడు నీకు బహుమానమిస్తాడు – నీవు ఆయనకు నమ్మకంగా ఉంటే.

మరోసారి 3నుండి 13వ వచనంవరకు చదువు. నీవు మొత్తంమీద ఏలాటి తలంపును పొందుతావ్? అది జయమనే తలంపు కాదా? "*మనం జయిస్తాం!*[41] మనం పోగొట్టు కొంటున్నట్టు కొన్నిసార్లు కన్పించవచ్చు, అయితే అంతంలో *జయం* మనదే. మనం చచ్చినా *గెలుపొందుతాం!*" ఈ మాటలు నీవు తిరిగి చదువ కోరవచ్చు. వాటిని బిగ్గరగా నీవు చెప్ప కోరవచ్చు. ఒక రోజులో పలుమార్లు నీవు వాటిని చదువగలుగునట్టు ఒక కాగితం మీద వ్రాసి నీకు కన్పించే చోట అతికించవచ్చు. లేదా ఆ వ్రాసిన పేపరు నీవు నీ వెంట తీసికొనిపోవచ్చు. నీకు నాకు దేవుడనుగ్రహించు బలీయమైన సందేశం: జయం మనదేనని!

ఆరు మరియు ఏడు బూరల మధ్య కాలంలో యిద్దరు సాక్షుల కథ సంపూర్ణమౌతుంది. 14వ వచనం యిలా ప్రకటిస్తుంది, "రెండవ శ్రమ గతించెను; ఇదిగో మూడవ శ్రమ త్వరగా వచ్చుచున్నది." ఏడవ బూరమీదనున్న భాగాన్ని చదవడానికి మనం సిద్ధంగా ఉన్నాం.

ముగిస్తుండగా, "ఏడవ బూర ఊదడానికి నీవు ఆయత్తమైయున్నావా?" అని నేను అడగాలి. నిజంగా మారుమనస్సు పొందకుండగనే, ఆయనవైపు తిరుగకుండగనే, దేవుని మహిమను నీవు గుర్తించడం అసాధ్యమా? నీవు క్రైస్తవుడవైయుంటే, ప్రభువును సేవించడంలో పూర్ణ హృదయం లేకుండ ఉండడం సాధ్యమా? ఈ దినాన ప్రభువు కొరకు మరణించడానికి నీవు పిలువబడితే, నీవు సిద్ధంగా ఉన్నావా? నమ్మకమైనవారికి మాత్రమే దేవుడు బహుమానమిస్తాడన్న సంగతి గుర్తుంచుకో. "జయం మనదేనని" నమ్మకమైన క్రైస్తవులు మాత్రమే నిజంగా చెప్పగలరు! ఆత్మ సంబంధమైన అవసరత నీకు ఏదైనా ఉంటే, దాన్ని నేడే తీర్చుకో![42]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

8వ వచనం చర్చిస్తుండగా, ఆ "మహా పట్టణంమీద" నీవొక చార్టు తయారు చేయవచ్చు. ఈ విధానాన్ని నీవు ఉపయోగించవచ్చు:

| "మహా పట్టణము" | | |
|---|---|---|
| **స్థలం** | **గుణం** | **అంతం** |
| సొదొమ | చెడుగుతో కూడినది | దేవునిచే తీర్పుతీర్చబడింది! |
| ఐగుప్తు | నియంతృత్వము | దేవునిచే తీర్పుతీర్చబడింది! |
| యెరూషలేము | అవిధేయత | దేవునిచే తీర్పుతీర్చబడింది! |

ప్రకటన 11:3-14 ఉపదేశించడానికి యితర అవకాశాలు: “ఎల్లవేళలా దేవుడు చివరి మాట అంటాడు” (“చివరి మాట” “యిక్కడికి ఎక్కిరండి ... .”); “నిరీక్షణలేమి, మహిమ.” “ఇద్దరు సాక్షులు” అని పిలిచి Charles Ryrie నాలుగు భాగాలుగా విభజించాడు: (1) వారి కాలము (3 వ.); (2) వారి లక్షణాలు (4-6 వచనాలు); (3) వారు చంపబడడం (7-10 వచనాలు); (4) వారు మార్పు చెందడం (11-14 వచనాలు).[43] “విజయ ధ్వనులు” అంటూ 11వ అధ్యాయాన్ని Albert Baldinger కవర్ చేశాడు. అతని అవుట్‌లైన్ (సంక్షిప్త వర్ణన): (1) అభయమిచ్చు ధ్వనులు (1, 2 వచనాలు); (2) చలనం లేని ధ్వనులు (3-10 వచనాలు); (3) జయముపొందిన ధ్వనులు (11-14 వచనాలు).[44]

---

సూచనలు

[1]Eddie Cloer, ప్రకటన మీద ప్రకటించబడని నోట్సు, n.d. [2]మూడు వాస్తవాలను నీవు రివ్యూ చేయగోరవచ్చు. [3]“Comes up” అనేది గ్రీకులో వర్తమాన కాలం - కొనసాగించే కార్యాన్ని చూపుతోంది. మంచిని, సత్యాన్ని దుష్టశక్తులు లేక వ్యతిరేకిస్తునే ఉంటాయి (17:8 చూడు). [4]ఈ యుద్ధాలను 12వ అధ్యాయం చర్చించేటప్పుడు వివరంగా చూస్తాం; అయితే ప్రస్తుతానికి (1) అది ఆత్మ సంబంధమైన యుద్ధమని, భౌతికమయింది కాదని, మరియు (2) ఇది కొనసాగుతుండే యుద్ధమని, ఒకసారి జరిగే పోరు కాదని (ఎఫెసీయులకు 6:12 చూడు). [5]లూకా 10:19లో క్రీస్తు యొక్క వాగ్దానాన్ని చూడు, “ఏదియు మీకెంత మాత్రమును హాని చేయదు” అని ఆయన తన శిష్యులతో అన్నారు. తరువాత, వారిలో కొందరు తమ విశ్వాసము నిమిత్తము హతసాక్షులయ్యారు - అయితే వారి ఆత్మలకు ఏ “హానియు” కలుగలేదు. “క్రూరమృగమును” గూర్చిన 36 రిఫరెన్సుల్లో యిది మొదటిది. [7]ఆ మృగము యోహాను పాఠకులకు ఎరుకైనదేనని “beast”కు ముందు (“the”) అని ఉన్నందున కొందరు ఊహించారు. అలా కానవసరం లేదు. “నా యిద్దరు సాక్షులు” అని 3వ వచనంలో ఉంది. అయితే ఆ యిద్దరు సాక్షులు అనే సింబాలిజం వారికి తెలియక పోవచ్చు: 11వ అధ్యాయానికి ముందుగాని తరువాతగాని ఆ అలంకారం భాష వినియోగించబడలేదు. [8]ఆ మృగాన్ని గూర్చిన పూర్తి వివరణ కొరకు “తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో” అనే పాఠమును వచ్చే సంచికలో చూడు. ఆ మృగము అగాధపు రాజు అని తరచుగా ఊహింపబడుతుంది (9:11), కాని అది అలా కానవసరంలేదు. ఆ మృగాన్ని “క్రీస్తు విరోధిగా” అనేకమంది రచయితలు గుర్తిస్తారు. ఈ సంచికలోని “ ‘క్రీస్తు విరోధి’ మరియు ప్రకటన,” “పాపము యొక్క స్వనాశన స్వభావము” అనే పాఠాలను చూడు. [9]“పాపము యొక్క స్వనాశన స్వభావం” అనే పాఠమును చూడు. [10]“ముగింపగానే” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం “వారి సాక్ష్యము అనుకున్న స్థాయికి లేక ముగింపుకు చేరుకుందని సూచిస్తుంది” (Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987], 145).

[11]సింబాలిజంకు, వాస్తవానికి మధ్యగల వ్యత్యాసానికి కొద్ది వివరణ అవసరం కావచ్చు: యోహాను దర్శనంలో, క్రూరమృగము వారిపై పడక ముందే యిద్దరు సాక్షులు తమ ప్రకటనను ముగించినట్టుంది. వాస్తవానికి, వాక్యాన్ని ప్రకటించేవారు ఉపదేశిస్తుండగా, దుష్టశక్తులు మానక వారిమీద పడుతునే ఉన్నాయి (క్రైస్తవులు చంపబడుతునేయున్నట్టు 6:9-11లో సూచింపబడింది). అసంబద్ధం లేదు. ఒకటి సింబాలిజం మరొకటి వాస్తవం - అయితే ముగింపు ఒకటే. [12]యెషయా 55:11 చూడు. [13]8, 9 వచనాలలో “శవాలను” గూర్చిన ప్రస్తావన ముమ్మారు వచ్చింది. ఆది భాషలో, మొదటి రెండు రిఫరెన్సులు ఏకవచనంలోను (అక్షరార్థంగా, “మృత దేహము”), మూడవది బహువచనంలోను ఉంది (అక్షరార్థంగా “మృత దేహాలు”), పని యొక్క ఏకత్వాన్నీ సాక్షుల గతినీ మొదటి రెండు సూచిస్తున్నట్టున్నాయి. ప్రజలు అలాగే బాధింపబడుతున్నప్పటికి వారి “హృదయమని” (ఏకవచనం) మనం మాట్లాడుతాం. [14]11వ అధ్యాయంలో “great” (మహా) అనే పదం పలుమార్లు కన్పిస్తుంది. ఆ అధ్యాయంలో “great” అనేది కీలక పదం. [15]“కట్నములు” (gifts) అనేవి విందులోని శ్రేష్ఠమైన భాగాలని కొందరు తలంచుతారు (ఎస్తేరు 9:19 చూడు). [16]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.:

Wm. B. Eerdmans Publishing Co., n.d.), 138. [17]వారిని పాతిపెట్టగోరిందెవరో మనకు చెప్పబడలేదు. ఈ దృశ్యానికి వివరాలతో పనిలేదు. స్నేహితులు లేక సానుభూతి చూపే క్రైస్తవేతరులు కావచ్చు. (అపొస్తలుల కార్యములు 19:31లో క్రైస్తవేతర సోదరులు పౌలును తప్పించ ప్రయత్నించారు.) [18]"సంతవీధి" అని తర్జుమా చేయబడింది 11:8 అక్షరార్థంగా "విశాలమైన" లేక "వెడల్పయిన" అని (మత్తయి 7:13లో "విశాలమైన" అని తర్జుమా చేయబడింది). అంటే అక్షరార్థంగా "విశాలమైన రోడ్డు." మెయిన్ స్ట్రీట్‌కు అది సామాన్యమైన పదం. [19]"అన్ని చోట్ల ఉన్న మనుష్యులందరు" అనడానికి "ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని, జనములకును" అని ఉపయోగింపబడింది (11:9). "భూనివాసులు" అనేదానికి (11:10) పర్యాయ పదంగా యిది ఉపయోగింపబడింది. (భూనివాసులు అంటే అవిశ్వాసులు, క్రైస్తవేతరులు.) [20]Burton Coffman పలు ఉదాహరణలను చరిత్రనుండి యిచ్చాడు (*Commentary on Revelation* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1979], 251-52).


[21]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 106. [22]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 138. See also Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 226. [23]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis, Mo.: Concordia Publishing House, 1976), 80-81. [24]Caird, 138. [25]Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 115. In my class with the Judsonia church, Joel Davis commented that "it rained on their parade." [26]అదికాండము 2:7; 6:17; 7:15, 22 చూడు. [27]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 55. [28]William Cullen Bryant, "The Battlefield," 1839; quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations,* 16th ed., gen. ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 411. [29]Mounce, 228. [30]సాక్షులు మేఘారూఢులై పరలోకానికి వెళ్లిపోవడం ఏలీయా ఆరోహణాన్ని గుర్తు చేస్తుంది (2 రాజులు 2:11).

[31]12వ వచనం శరీర పునరుత్థానాన్ని గూర్చి మాట్లాడుతుందనేవారు, 13వ వచనం క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు అన్నీ లయమైపోతాయని వ్యాఖ్యానిస్తారు గాని, భాష ఆలాటిదాన్ని సూచించదు. అదే విషయాన్ని నమ్మే కొందరు 13వ వచనం ముందు 12వ వచనం తరువాత కాలక్రమాన్నిబట్టి రావాలని అంటారు. ఇది సాధ్యమే కాని, గ్రంథాన్ని సహజంగా చదివేది అలా కాదు. [32]ముందుగా 6వ అధ్యాయంలో మనం ఒక భూకంపాన్ని చూచాం. అయితే భూమిని సంపూర్ణంగా అది లయము చేసేదైయుంటుందని అక్కడ మనం అనుకున్నాం. 11వ అధ్యాయంలో పాక్షిక నాశనం మాత్రమే. ఈ భూకంపానికి సంబంధించిన సింబాలిక్ ప్రాముఖ్యతను "మహా దినము ... వచ్చెను" అనే పాఠమును ప్రకటన 2వ పుస్తకంలో చూడు. [33]Mounce, 229. [34]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 163. "మహా పట్టణం" (బబులోను) "చెల్లింప వలసిన మిగిలినదానికి" 18వ అధ్యాయం చూడు. [35]"ఏడు" మరియు "ఒక వెయ్యి" యొక్క సింబాలిజం ప్రాముఖ్యత కొరకు "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠమును ప్రకటన 1వ పుస్తకంలో చూడు. [36]"ఏడువేలకు" ప్రత్యేకమైన సింబాలిక్ ప్రాధాన్యత ఏదీలేదని కొందరు నమ్ముతారు. కొందరైతే ఏలీయా దినాల్లో బయలుకు మోకాళ్లూనని ఏడువేలమంది ఉన్నట్టు చెప్పుతారు (1 రాజులు 19:18); 1 రాజులు 19లోని ఏడువేలమందికి, ప్రకటన 11లోని ఏడువేల మంది "వ్యతిరేకమైన సముజ్జీలని" వారంటారు. [37]KJV "the remnant" అని అంది, ఆది భాషలో "మిగిలినవారు" (NKJVని చూడు). [38]"సామూహికంగా మార్పు పొందినట్టు" ఊహింపబడిన వీరు యూదులకు (11వ అధ్యాయంలో) కొందరు పరిమితి చేశారు. యూదులపై దేవునికి ఏ విధమైన అభిలాష లేదని ముందుగా చూచాం. [39]McGuiggan, 163. [40]యెహోషువ 7:6, 19; యెషయా 42:12; యిర్మీయా 13:16; లూకా 18:13; 1 పేతురు 2:12; ప్రకటన 14:7; 15:4; 16:9లను చూడు.

[41]శ్రోతలు నీతో కూడ "మనం జయిస్తాం" అని చెప్పమను. [42]ప్రసంగంగా ఉపయోగిస్తే ప్రభువును అంగీకరించమని చెప్పు. [43]Charles Caldwell Ryrie, *Revelation* (Chicago: Moody Press, 1968), 72-75. [44]Baldinger, 53-57.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. (గత పాఠంనుండి) సాక్ష్యమివ్వడంలో నీవు ఎరుగవలసిన మూడు వాస్తవాలను రివ్యూ చేయి.
2. ఈ పాఠం ప్రకారం, సాక్ష్యమిచ్చుటను గూర్చి నీవు ఎరుగవలసిన నాల్గవ వాస్తవమేమి?
3. మనం దేవునిచే కాపాడబడినా, ఏ విషయంలో మనం ఆపదకు లోనైయుంటాం?
4. 11వ అధ్యాయం "క్రూరమృగమునుండి" మనం ఏమి నేర్చుకుంటాం?
5. అగాధమును గూర్చి "పాపము యొక్క స్వనాశన స్వభావం" చెప్పేదేమో రివ్యూ చేయి.
6. ఈ పాఠం ప్రకారం, "వారు తమ సాక్ష్యమును ముగించిన తరువాత" అనేదాని ప్రాముఖ్యత ఏమి?
7. సువార్త వ్యాపకాన్ని దుష్టశక్తులు ఆపగలవా?
8. ఆ యిద్దరు సాక్షుల దేహాలను భూనివాసులు ఎందుకు పాతిపెట్టనియ్యలేదు?
9. సొదొమ, ఐగుప్తు, యెరూషలేములను గూర్చి నీకు ఏమి తెలుసు (అంటే, క్రీస్తు, ఆయన అపొస్తలుల దినాల్లోని యెరూషలేము)? ఆ "మహా పట్టణపు" శీలాన్ని గూర్చి ఈ పేర్లు ఏమి చెప్తుతాయి? ఆ "మహా పట్టణపు" గతిని గూర్చి పేర్లు నీకు ఏమి తెలుపుతాయి?
10. ఈ పాఠం ప్రకారం, సాక్ష్యమిచ్చుటను గూర్చి నీవు ఎరుగవలసిన అయిదవ వాస్తవమేమి?
11. "$3^1/_2$" సింబాలిక్ నంబరు అర్థాన్ని రివ్యూ చేయి. ఈ పాఠం ప్రకారం, "$3^1/_2$ సంవత్సరాలకు," "$3^1/_2$ దినాలకు" ఉన్న భేదంలోని ప్రాముఖ్యత ఏమి?
12. 12వ వచనం శరీర పునరుత్థానాన్ని చిత్రిస్తుందా లేక సింబాలిక్ (ఆత్మ సంబంధమైన) పునరుత్థానాన్ని చిత్రిస్తుందా? ఏ విధంగానైనా, ఏదో యొక దినాన మనం లేపబడతామనే నిరీక్షణను 12వ వచనం మనకిస్తుందా?
13. మనుష్యుల మీద భూకంపం యొక్క ప్రభావమెంత? వారు మారుమనస్సు పొందారని దీని భావమా?
14. ఇద్దరు సాక్షుల కథను నీవు చదివేటప్పుడు మొత్తంమీద నీకు ఏలాటి భావం కలుగుతుంది?



వధింపబడిన ఇద్దరు సాక్షులు (11:7)



వధింపబడిన ఇద్దరు సాక్షులను అపహసించుట (11:8–10)



**ఇద్దరు సాక్షులు పరలోకమునకు ఆరోహణమగుట (11:12)**